





క్రోసూరులో...



మహిళల హర్షాతిరేకం..





క్రోసూరులో...



సత్తెనపల్లిలో జన సందోహం

బాబుకు.. బ్రహ్మరథం

- దద్దరిల్లిన క్రోసూరు, సత్తెనపల్లి
- భారీగా తరలివచ్చిన మహిళలు, మైనార్టీలు

క్రోసూరు, సత్తెనపల్లి(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి), ఏప్రిల్ 6: జనమే జనం.. మహిళలు, యువత, పిల్లలు పోటెత్తారు. ప్రజాగళం సభలు దద్దరిల్లాయి. పల్నాట ఎన్నికల శంఖారావం పూరించేందుకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. భారీగా తరలివచ్చిన ప్రజానీకంతో క్రోసూరు, సత్తెనపల్లి ప్రధాన రహదారులు జనసంద్రాన్ని తలపించాయి. అడుగడుగునా ప్రజలు అధినేతకు అపూర్వ స్వాగతం పలికారు. సభలకు జనం పోటెత్తడంతో కూటమి శ్రేణుల్లో సరి కొత్త ఉత్సాహాన్ని నింపింది. చంద్రబాబు ప్రసంగాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఎక్స్‌కవేటర్ల సాయంతో భారీ పూలమాలలతో అభిమానులు, నేతలు చంద్రబాబును ఘనంగా సత్కరించారు. క్రోసూరులోని ఎన్టీఆర్ సెంటర్, సత్తెనపల్లిలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లలో జరిగిన ప్రజాగళం సభల్లో చంద్రబాబు ప్రసంగించారు. క్రోసూరు, సత్తెనపల్లికి ఎన్నోసార్లు వచ్చా.. ఈసారి మాత్రం ఎక్కడాలేని ఉత్సాహం వచ్చిందని జనాన్ని చూసిన అధినేత ఆనందం వ్యక్తం చేశారు. తొలుత చంద్రబాబు హెలికాఫ్టర్‌లో క్రోసూరుకు వచ్చారు. ఆ తర్వాత రోడ్‌షోగా క్రోసూరు, సత్తెనపల్లిలో పర్యటించి ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ప్రసంగించారు. దారిపొడవునా ప్రజలు బాబుకు నీరాజనాలు పట్టారు. మండు టెండ ని లెక్క చేయకుండా వేలాదిమంది ప్రజలు శనివారం మధ్యాహ్నా మే అందుకూరు కూడలికి తరలివచ్చి నిరీక్షించారు. క్రోసూరులో కొమ్మాలపాటి, భాష్యం ప్రవీణ్ అనుచరులు, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఐక్యతని చాటారు. కొమ్మాలపాటి శ్రీధర్ అధ్యక్షతన సభ నిర్వహించాలని భాష్యం ప్రవీణ్‌కి ఆదేశాలు జారీ చేశారు. సభలో చంద్రబాబు ప్రసంగం ప్రారంభిస్తూనే పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఎమ్మెల్సీ పదవిని ప్రకటించారు. క్రోసూరు పర్యటన ముగించుకుని సత్తెనపల్లికి చేరుకోవడానికి ఆలస్యమైనప్పటికీ వేలాది మంది ప్రజలు చంద్రబాబు రాక కోసం నిరీక్షించారు. రాత్రి 10 గంటలైనా ఎంతో ఓపిగ్గా జనం చంద్రబాబు ప్రసంగాన్ని ఆలకించారు.



సత్తెనపల్లిలో ప్రసంగిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ, అభివాదం చేస్తున్న చంద్రబాబు, పక్కన శ్రీకృష్ణ దేవరాయలు

సత్తెనపల్లిలోనే బస

సత్తెనపల్లిలో శనివారం రాత్రి చంద్రబాబు బస చేశారు. సభ అనంతరం పట్టణంలోని వెంకటేశ్వర గ్రాండ్‌కు వెళ్లారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. పల్నాడు జిల్లాలోని ఏడు అసెంబ్లీ అభ్యర్థులు, లోక్‌సభ అభ్యర్థి లావుతో ఎన్నికల వ్యూహాలపై చంద్రబాబు చర్చించనున్నారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత చంద్రబాబు హెలికాప్టర్లో కృష్ణా జిల్లా పామర్రు బయలుదేరి వెళ్తారని టీడీపీ నేతలు తెలిపారు.



ప్రసంగిస్తున్న జంగా, పక్కన యరపతినేని



కపిలవాయికి పసుపు కండువా కప్పుతున్న చంద్రబాబు

- నాది విజన్.. జగన్‌ది పాయిజన్. గంజాయి కావాలంటే జగన్ రావాలి.. గంజాయి పోవాలంటే ఎన్డీయే అధికారంలోకి రావాలి.
- జాబ్ కావాలంటే బాబు రావాలి. మెగా డీఎస్సీ నిర్వహిస్తా. జాబ్ క్యాలండర్‌ను అమలు చేస్తా. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఇస్తాను.
- వంద రోజుల్లో జే బ్రాండ్ మద్యం, గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిస్తా.
- ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నా.. దుల్హాన్.. రంజాన్ కానుకను అందిస్తా.
- కార్మికుల ఉపాధికి గండి కొట్టిన ఫ్యాన్‌కు ఈ ఎన్నికల్లో సమాధి కట్టాలి.
- సీఎం జగన్ జనానికి రూ.10 ఇచ్చి వారి నుంచి వివిధ రూపాల్లో రూ.100 తీసుకుంటున్నారు. పెంఛన్ల పంపిణీలో జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు.
- అధికారంలోకి రాగానే అమరావతిని నిర్మించి, పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించి వలసలు నివారిస్తా. పేదరికంలేని రాష్ట్రంగా తయారు చేస్తా.
- సంపద సృష్టించి అందరికీ పంచే పార్టీ తెలుగుదేశం. సూపర్ సిక్స్‌తో అందరి జీవితాలు మారతాయి.

గోదావరిని తీసుకొచ్చి.. సస్యశ్యామలం చేస్తా



- ఎన్డీఏ విజయంతో భవిష్యత్‌కు బంగారు బాటలు
- ఉచిత ఇసుక అందించి కార్మికులకు ఉపాధి కల్పిస్తా
- క్రోసూరు, సత్తెనపల్లి ప్రజాగళం సభల్లో చంద్రబాబు

ఈ ఏడాది సాగునీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. నేను అధికారంలో ఉండంగా గోదావరి జలాలను సాగర్ కుడి కాల్వకు తరలించే ఎత్తిపోతల పథకాన్ని చేపడితే ఈ దుర్మార్గపు జగన్ దానిని నిలిపివేశాడు. మళ్లీ అధికారంలోకి రాగనే యుద్ధప్రాతిపదికన గోదావరి జలాల తరలింపు పథకాన్ని పూర్తి చేస్తా. గోదావరి జలాలతో ఆయకట్టును సస్యశ్యామలం చేస్తాను.. అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు క్రోసూరు.. సత్తెనపల్లి ప్రజాగళం సభల్లో స్పష్టం చేశారు. ఆయా సభల్లో ఆయన ప్రసంగిస్తూ అన్నదాతలకు రూ.20 వేలు ఆర్థిక సహాయంతో పాటు ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించేందు కోసం ప్రాజెక్టులు పూర్తి చేస్తానని తెలిపారు. ఎన్నికల వరకు యువకులు సైకిల్‌పై తిరిగి ఎన్డీఏను గెలిపిస్తే భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తానని చెప్పారు. ఇసుక ఉచితంగా అందించి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పిస్తానన్నారు. అమరావతిలో ఎలాంటి అవకతకలు జరగలేదని, కానీ కావాలనే దానిని చంపేశారన్నారు. పెదకూరపాడులో కూడా ఐటీ పార్క్ వస్తుందని హామీ ఇచ్చారు.

టీడీపీలోకి ఎమ్మెల్సీ జంగా, కపిలవాయి

పసుపు కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు

పల్నాడు జిల్లాలో వైసీపీకి బిగ్‌షాక్ తగిలింది. ప్రజాగళం సభల్లో వైసీపీ సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. గురజాల నియోజవర్గానికి చెందిన బీసీ నేత ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తన అనుచరులతో సత్తెనపల్లి ప్రజాగళం సభలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా క్రోసూరు సభలో నరసరావుపేటకి చెందిన వైసీపీ ముఖ్య నాయకుడు, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయ్ కుమార్, న్యాయవాది చిన్నపరెడ్డి టీడీపీలో చేరారు. వీరికి చంద్రబాబు పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంగా మాట్లాడుతూ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధికి విజన్ ఉన్న నేత చంద్రబాబు అవసరం ఉందన్నారు. పల్నాడు, రాష్ట్ర దిశ దశ మారాలంటే చంద్రబాబును సీఎంని చేసుకోవాలన్నారు.



వైసీపీలో అయోమయం

- సీటు ఇచ్చినా పోటీకి అభ్యర్థుల వెనుకంజ
- అద్దంకి, పర్చూరు అభ్యర్థుల మార్పుపై ప్రచారం
- ఏమిచేయాలో పాలుపోనిస్థితిలో తాడేపల్లి పెద్దలు

బాపట్ల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కొన్ని సీట్ల విషయంలో వైసీపీ పెద్దలు ఎన్నెన్నె మార్పులు చేశారు. పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో ఎన్ని మార్పులు చేపట్టినా పార్టీ పరిస్థితి మెరుగకపడపోగా నానాటికీ దిగజారుతుంది. ఈ క్రమంలో ఆయా అభ్యర్థులు పోటీకి వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. సీటు దక్కినా పోటీకి ససేమిరా అంటుండటంతో వైసీపీలో అయోమయం నెలకొంటుంది. ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితులపై తాడేపల్లి పెద్దలకు ఏమిచేయాలో పాలుపోని పరిస్థితిలో ఉన్నారు. ఆయా అభ్యర్థుల మార్పుపై అధిష్ఠానం దృష్టి సారించినట్లు సమాచారం. పర్చూరు సీటు విషయంలో ఇప్పటికి మూడు సార్లు మార్చారు. మళ్లీ మార్పు జరిగితే నాలుగోసారి అవుతుంది. పర్చూరు ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్‌ను తప్పించి ఆ స్థానంలో అదే సామాజిక వర్గానికి చెందిన ఎడం బాలాజీని నియమించారు. అదేవిధంగా అద్దంకి విషయంలో నాలుగేళ్ల పాటు పనిచేసిన బాచిన కృష్ణచైతన్యను తప్పించి పాణెం హనిమిరెడ్డిని ఇన్‌చార్జిగా నియమించారు. అయితే ఈ రెండు సీట్ల విషయంలో వైసీపీ అధిష్ఠానం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ప్రత్యామ్నాయంగా కొత్తపేర్లు తెరపైకి తీసుకొచ్చే ఆలోచనలో తాడేపల్లి పెద్దలు ఉన్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. దర్శికి చెందిన ఓ మాజీ మంత్రి పేరు అద్దంకి సీటు విషయంలో రెండు రోజులుగా ప్రచారంలో ఉంది. నిన్నమొన్నటి వరకు వైసీపీలోనే ఉండి ఇటీవలే టీడీపీ తీర్థం పుచ్చుకున్న ఓ యువనేత కూడా ఉమ్మడి ప్రకాశానికి చెందిన మాజీ మంత్రి ద్వారా సీటు కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు సమాచారం. సహజంగా అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిత్వం కోసం పెద్దఎత్తున పోటీ ఉండడం సహజం. కానీ అందుకు భిన్నంగా ఖరారు చేసిన అభ్యర్థులు ఈ గుదిబండను వదిలించుకోవాలని చూడడం ఓ విచిత్రం అయితే ప్రత్యామ్నాయ పేర్ల విషయంలో కూడా అదే స్థాయిలో స్తబ్దత వైసీపీలో నెలకొని ఉండడం గమనార్హం.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) 6.27(ఆదివారం)

సహోరీ (ఉదయం) 4.40 (సోమవారం)

కోడ్ పక్కాగా అమలు చేయాలి

- జిల్లా అధికారులతో ముఖేశ్‌కుమార్‌మీనా

బాపట్ల, ఏప్రిల్ 6: జిల్లా పరిధిలో ఎన్నికల కోడ్, సీజర్ మేనేజ్‌మెంట్‌ను అధికారులు పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్ మీనా ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల అంశాలపై శనివారం ఆయన రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఓటర్ల దరఖాస్తుల పరిష్కారం, కోడ్ ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు, ఇతర ఫిర్యాదుల పరిష్కారం, సీజ్ చేసిన నగదు, మద్యం తదితర అంశాలపై కలెక్టర్, ఎస్పీలతో సమీక్షించారు. సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్, జేసీ శ్రీధర్, ఏఎస్పీ విఠలేశ్వర్, డీఆర్వో సత్తిబాబు, ఆర్వోలు, నోడల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయపార్టీలు, అభ్యర్థులు ఇంటింటా ప్రచారాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు ఉండాలని లేకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు జిల్లాలకు రానున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు ఓపికగా విని పరిష్కరించాలన్నారు.




సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ శ్రీధర్


LYCA
SUBASKARAN PRESENTS
ULAGANAYAGAN
KAMAL HAASAN
IN
SHANKAR'S
భారతీయుడు II
ZERO TOLERANCE
RELEASING IN
JUNE 2024
IN CINEMAS WORLDWIDE
MUSIC ANIRUDH DIRECTOR OF PHOTOGRAPHY RAVI VARMAN
G.K.M.TAMIL KUMARAN · M.SHENBAGAMOORTHY
PRODUCED BY SUBASKARAN
NETFLIX


ZEE STUDIOS & BONEY KAPOOR PRESENT
IN ASSOCIATION WITH FRESHLIME FILMS
IN CINEMAS
THIS WED.
BONEY KAPOOR'S
MAIDAAN
BASED ON A TRUE STORY
EXPERIENCE IT IN IMAX
ADVANCE BOOKING NOW OPEN
A FILM BY AMIT RAVINDERNATH SHARMA


VIJAY ANTONY FILM CORPORATION
MEERA VIJAY ANTONY
PRESENTS
WORLDWIDE RELEASE
APRIL 11
VIJAY ANTONY
లవ్ గురు
VINAYAK VAITHIANATHAN
U/A


MAHATEJA
APRIL
19
IN
THEATERS
TENANT
SCREENPLAY, DIALOGUES & DIRECTION Y. YUGANDHAR PRODUCER CHANDRASHEKHAR REDDY MOGULLA
ADITYA MUSIC


PARAVA FILMS
GOKULAM GOPALAN
SREE GOKULAM MOVIES
మలయాళంలో 200 కోట్లు సాధించిన
మంజుమ్మల్ BOYS
WRITER & DIRECTOR CHIDAMBARAM
PRODUCED BY BABU SHAHIR, SOUBIN SHAHIR, SHAWN ANTONY
ADVENTUROUS
BLOCKBUSTER
think music
MYTHRI MOVIE MAKERS


SUMMER FAMILY ENTERTAINER
VIJAY DEVERAKONDA
THE FAMILY STAR
PARASURAM
RAJU SHIRISH VASUVARMA
NOW IN CINEMAS



బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

రాష్ట్ర రాజధాని అమరావతి విధ్వంసం సిగ్గుచేటు

● 1572వ రోజుకు చేరుకున్న రైతు ఆందోళనలు

తుళ్లూరు, ఏప్రిల్ 6: రాష్ట్ర రాజధాని అమరావతిని విధ్వంసం చేయటం సిగ్గుచేటని 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శనివారం నాటికి 1572వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి ఆందోళనలు, నిరసన దీక్షలు చేస్తున్న పలువురు రైతులు మాట్లాడుతూ మూడు రాజధానులని రాష్ట్రాభివృద్ధికి గండి కొట్టారన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును పరిగణనలోకి తీసుకొని అమరావతి అభివృద్ధి కొనసాగించాలని డిమాండ్ చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు.

అభివృద్ధి-సంపద-సంక్షేమం

● అదే టీడీపీ విధానం.. నినాదం
● పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి
● తాడేపల్లిలో అపార్టుమెంట్‌వాసులతో లోకేశ్

మంగళగిరి, ఏప్రిల్ 6: అభివృద్ధితోనే సంపద సృష్టి సాధ్యపడుతుంది. ఆ సత్యాన్ని టీడీపీ నమ్ముతుంది. సంపాదన ఉంటే ఖర్చు ఎంతైనా చేయవచ్చు. సంక్షేమానికి పెద్దపీట వేయవచ్చు. అభివృద్ధి-సంపద-సంక్షేమం అనేదే టీడీపీ విధానం. నినాదం.. అని ఆ పార్టీ మంగళగిరి అభ్యర్థి నారా లోకేశ్ తేల్చి చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లోకేశ్ శనివారం తాడేపల్లిలోని పూజిత అపార్టుమెంట్‌వాసులతో సమావేశమై ప్రసంగించారు. జగన్ తిరోగమన చర్యలతో తమ లక్ష్యం కొంత కష్టంతో కూడుకున్నదే అయినా పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. పెద్దఎత్తున పరిశ్రమలను రప్పించి ఇరవై లక్షల మందికి ఉద్యోగాలను ఇప్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఉపాధికల్పన యజ్ఞం ద్వారా రాష్ట్ర సంపద రెండున్నర రెట్లు వృద్ధి చెందుతుందన్న నమ్మకం తమకుందన్నారు. దీని వల్ల ఇప్పటికన్నా మరింత మెరుగైన సంక్షేమాన్ని ప్రజలకు అందించవీలతుందన్నారు. అప్పులు చేసి సంక్షేమం చేస్తే.. పన్నులు, చార్జీల రూపంలో ప్రజలపై భారాన్ని వేయాల్సి వస్తుదన్నారు. ప్రస్తుతం జగన్ పాలనలో ఇన్నిరకాల పన్నులు ఈ రీతిన పెరగడానికి రూ.12 లక్షల కోట్ల అప్పుల భారమే కారణమన్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకి భూములిచ్చిన రైతులకు అధికారంలోకి వచ్చిన రెండు మాసాల్లోగా రాజధాని అమరావతి ఏరియాలో భూములు కేటాయించి వారికి న్యాయం చేస్తామని చెప్పారు. మంగళగిరికి పరిశ్రమలు రావన్న ఎమ్మెల్యే ఆళ్ల వ్యాఖ్యలపై లోకేశ్ మండిపడ్డారు. విధ్వంసకర పాలన వల్లే ఒక్క పరిశ్రమ, ఒక్కరికి ఉద్యోగం కానీ రాలేదన్నారు. దీంతో ఉద్యోగాల కోసం మన పిల్లలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సివచ్చిందన్నారు. అధికారంలో లేకపోయినా ఐదేళ్లుగా తాను 29 సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అమలుచేశానని గుర్తుచేశారు. ఐటీ కంపెనీ రప్పించి 150 మందికి ఉద్యోగాలను కూడా ఇప్పించానన్నారు. చేనేతల కోసం వీవర్స్‌శాలను ఏర్పాటు చేసి టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని చేనేత కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించామన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్‌ను ఏర్పాటుచేసి 40 వేలమందికి ఉపాధిని కల్పించి తీరుతామని చెప్పారు.



తాడేపల్లిలోని పూజిత అపార్టుమెంటు వాసులతో మాట్లాడుతున్న నారా లోకేశ్

రివర్‌ఫ్రంట్‌ను అభివృద్ధి చేయాలి

అమరావతిలో కరకట్ట వెంబడి రివర్‌ఫ్రంట్‌ను హైదరాబాద్ ట్యాంక్‌బండ్ మాదిరి అభివృద్ధి చేయాలని, అమరావతిని కల్చరల్ అండ్ హెరిటేజ్ సెంటర్‌గా అభివృద్ధి చేయాలని పూజిత అపార్టుమెంట్‌వాసులు కోరారు. మంగళగిరి ప్రాంతంలో పెయింటింగ్ పరిశ్రమలను, పసుపు ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను అభివృద్ధి చేయాలన్నారు. మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో వాటర్ స్పోర్ట్స్ గేమ్స్‌ను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అమరావతిలోని విట్, ఎస్ఆర్ఎం వంటి విద్యాసంస్థలకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేయాలని, డిజిటల్ లైబ్రరి, వర్క్‌షాపులు, రీసెర్చి సెంటర్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. వారి సమస్యలపై లోకేశ్ స్పందిస్తూ అధికారంలోకి వచ్చాక వీధిలైట్లు, అండర్ గ్రౌండు డ్రెయినేజి, ప్రతి ఇంటికి కుళాయి, కృష్ణానదిపై అవసరమైన చోట్ల, కాల్వలపై చెక్ డ్యామ్‌లను ఏర్పాటుచేస్తామని, కొండ ప్రాంతాల్లో హైకింగ్ ట్రయల్స్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నందం అబద్దయ్య, వల్లభనేని వెంకట్రావు, అమరా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

పల్నాడు ప్రజలకు మాటిచ్చి మోసం చేశారు

● క్షమాపణ చెప్పాకే జగన్ ఇక్కడ అడుగు పెట్టాలి
● జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఏప్రిల్ 6: మాటిచ్చి మోసం చేసిన జగన్ పల్నాడు ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాకే పల్నాడు గడ్డపై అడుగు పెట్టాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలసి శనివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. జీవీ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో సీఎం జగన్, ఎమ్మెల్యే బొల్లా పల్నాడుకు తీరని ద్రోహం చేశారన్నారు. పల్నాడు ప్రాంతానికి కరువు తీర్చడం కోసం టీడీపీ హయాంలో చంద్రబాబు గోదావరి, పెన్నా అనుసంధానం చేసి నకరికల్లు వద్ద ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి రూ.6వేల కోట్లు నిధులు కేటాయిస్తే జగన్ దాన్ని అటకెక్కించారని అన్నారు. వినుకొండలో 100పడకల ఆసుపత్రి నిర్మిస్తామని, బొల్లాపల్లి చెరువుకు ప్రధాన కాలువ నుండి నీటి సరఫరా చేస్తామని, మైనారిటీ, గురుకుల పాఠశాలలకు నిధులిస్తామని, వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను పూర్తిచేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. సీఎంని అడిగే ధైర్యం బొల్లాకు లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ బొల్లాపల్లి మండలంలో తాగునీటి కష్టాలు తీర్చడానికి రూ.10కోట్లు, తారురోడ్ల నిర్మాణానికి రూ.20కోట్లు, 100 పడకల ఆసుపత్రికి, ముస్లిం మైనారిటీ కళాశాలలకు నిధులు మంజూరైనట్లు బొల్లా పచ్చి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. వినుకొండ ప్రజలు తెలివైనవారని, బొల్లాకు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు మానుకొండ శివప్రసాద్, షమీంఖాన్, ఆయూబ్ ఖాన్, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

సంక్షేమం పేరిట బటన్ నొక్కుడుతో మోసం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



భవిష్యత్ గ్యారెంటీ పత్రాలను ప్రదర్శిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి తదితరులు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్6: నవరత్నాల సంక్షేమ రాజ్యం అంటూ బోగస్ బటన్ నొక్కుళ్లతో ఇంకెంత కాలం ప్రజలను మోసం చేస్తావు జగన్ అని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. పట్టణంలో 25వ వార్డులో కుటుంబ సాధికార సారధులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల డ్వాక్రా మహిళలకు ఆసరా, విద్యార్థులకు విద్యా దీవెన, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, నగదు అన్ని విషయాల్లోను బటన్‌లు నొక్కినా డబ్బులు మాత్రం లబ్ధిదారుల ఖాతాల్లో వేయలేదని ఆయన ధ్వజమెత్తారు. పింఛన్ల పంపిణీ విషయంలో ఇంటింటికి వెళ్ళటం కుదర లేదని రాద్ధాంతం చేస్తున్న అధికార పక్షాన్ని బటన్‌లు నొక్కిన మొత్తాలను ఖాతాల్లో వేయకుండా ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. బటన్ నొక్కి నెల కావస్తున్నా 90శాతం విద్యార్థులకు విద్యాదీవెన అందలేదని, కరువు, తుఫాన్‌ల పరిస్థితుల్లో నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సాయం కూడా అందించ లేదని వాపోయారు. సొంత కాంట్రాక్టర్ల బిల్లుల కోసం వేల కోట్ల రూపాయలు మళ్ళించి చెల్లింపులు చేస్తున్న జగన్ సర్కార్ పేదల సంక్షేమంపై ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తుందో చెప్పాలన్నారు.



ఉద్యోగావకాశాలు

➡ సేల్స్ మెన్స్ కావలెను ప్రముఖ క్లాత్ షోరూమ్ గుంటూరులో శారీస్ విభాగం నందు పనిచేయుటకు అనుభవం కలిగిన లోకల్ వారు కావలెను. మంచి శాలరీ కలదు. సంప్రః 9849414145.
AA-775

➡ నర్సరీలో పని చేయుటకు మంచి మార్కెటింగ్ స్కిల్స్ గల సేల్స్ గర్ల్స్ కావలెను. శ్రీమకరంద నర్సరీ శిల్పారామం దగ్గర, మహాత్మాగాంధి ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-2, గుంటూరు. ఫోన్ : 9494964459.
SPA-5232

➡ శ్రీ లలితా కోల్డ్ స్టోరేజ్ ప్రత్తిపాడు నందు పనిచేయుటకు ఛాంబర్ గుమాస్తా కావలెను. అడ్రస్: జూనియర్ కాలేజ్ ప్రక్కన ప్రత్తిపాడు, సెల్ : 98490 56133.
AJG-184916

➡ ట్యాలీ కంప్యూటర్ నాలెడ్జితో అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ ఇవ్వబడును. సంప్రదించండి సెల్ : 8886320128, 94410 44729.
AJG-184919

➡ ప్రముఖ MNC కంపెనీలో ASOగా వర్క్ చేయుటకు డిగ్రీ అర్హత కలిగిన గృహిణులు, Rtd ఉద్యోగులు & కస్టమర్లుగా 10th పాస్ అభ్యర్థులు కావలెను. జీతం + కమీషన్ + అలవెన్స్. సంప్రః 9848647051, 9059150774.
AJG-184909

➡ తెనాలిలో RR ఫర్నీచర్ షాపు నందు పనిచేయుటకు యువకులు కావలెను. అర్హత : 10th సంప్రః సెల్ : 9966029044.
AJG-184273

➡ రాయల్ ఎన్ఫీల్డ్ షోరూం, గుంటూరు నందు పని చేయుటకు 2 సం॥ల అనుభవం గల మేనేజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ (F), టెలికాలింగ్ (F), సర్వీస్ ఇన్‌ఛార్జ్, మెకానిక్స్ కావలెను. సంప్రః 8341622655.
KC-6

➡ కనుమూరి హాస్పిటల్‌లో పనిచేయుటకు ICU, NICU, WARDS నందు అనుభవం గల B.Sc, GNM, ANM Nursing Staff (F), సెక్యూరిటీ గార్డ్స్ (F) కావలెను. సంప్రః 9505523388, 9962462441.
KC-1404

➡ స్టూడియోలో పనిచేయుటకు ఆల్బమ్ డిజైనర్స్ / ఇంటర్‌నెట్ (experience) లేడీ ఆపరేటర్స్ కావలెను. అరండల్‌పేట, 12/3, గుంటూరు. సెల్ : 9849022578.
AAA-8747

➡ గుంటూరు మ్యారేజ్ బ్యూరో ఆఫీస్ నందు పని చేయుటకు మహిళా టెలికాలర్స్ కావలెను. జీతం : 12K నుండి 15K, అర్హత : ఇంటర్ ఆపైన, డేటా ఎంట్రీ వచ్చి ఉండాలి. సంప్రః సెల్ : 9393763666.
SPA-5187

➡ Wanted experienced full time teachers for classes III-X all subjects & Mother teachers for Nur - class II, PET and floor incharges. Sri Vidhya High school, NGGOS colony, Gnt. 9701022900, 9110319031.
SSDAM-1254

➡ Wanted Supervizers - Age : 40 yrs and English Teachers - Age: 45 Yrs. Work Location : India & Abroad. Contact : 91210 57233
AJB-13

➡ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం,జీతం18k. ఫోన్ : 9160900024 / 9640400073
AJH-14263

➡ SOUS CHEF for Newly Opening Multi - Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual: Degree, Resume : m3344b@gmail.com
AJB-182035

రియల్ ఎస్టేట్

➡ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, వెనిగండ్ల, అగతవరప్పాడు, పెదకాకాని, కొప్పురావూరు, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ. సంప్రః జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ఫోన్ : 73823 96677
SAAA-720

➡ తెనాలి ఆటోనగర్ నందు అర్బన్ ప్రైమ్ వారి CRDA అప్రూవ్డ్ వెంచర్ నందు గజం 16000/- మాత్రమే. 75% బ్యాంకు లోను, స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు. వివరాలకు సంప్రః 9642383060, 8886855355
AJG-184760

➡ గుంటూరు, విజయవాడ, Hyd, మంగళగిరి, కాజా, పెదకాకాని, గోరంట్ల, లాం, GPR, జనచైతన్య, రామకృష్ణ OK సిటీ, మెగా సిటీ, రాజధాని ప్లాట్స్, పొలాలు, అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రః 86390 01165, 9849473838.
AJG-184908

➡ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి ఫోన్ నెంబర్ : 9848986831.
SJAA-04

➡ గుంటూరు సిటీకి అతి సమీపంలో లాం గ్రామం నందు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర సువర్ణ కుటీర్ డెవలపర్స్ వారి 18వ CRDA అప్రూవ్డ్ వెంచర్ చ.గ 10,000 మాత్రమే. బ్యాంకు లోను, బై బ్యాక్ సౌకర్యం కలదు. సంప్రః 88868 55355, 88863 55955
AJG-184754

PLOT FOR SALE

➡ AP రాజధాని పూలింగ్ లాండ్‌కి 3km దూరంలో 14వ మైలు దగ్గరలో APCRDA అప్రూవల్ ప్లాట్స్. బ్యాంక్ లోన్, గజం 14,000/-. సంప్రః 7730099126, 9014437611.
AAA-8304

ఇల్లు అమ్మకము

➡ గుంటూరు K.V.P. కాలనీ, 2వ లైను, వాటర్ ట్యాంక్ దగ్గర, 100 Sq.Yards వెస్ట్ ఫేసింగ్ నూతనంగా నిర్మించిన 2BHK ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. సంప్రః 9866534472.
AJG-184181

FLAT FOR SALE

➡ గుంటూరు, అమరావతి రోడ్, దేవి ఎలక్ట్రికల్స్ దగ్గర, ప్రియా గార్డెన్స్ పక్కన రోడ్డు, KVR ఎక్లేవ్ అపార్ట్‌మెంట్, 2BHK, 5వ ఫ్లోర్, 1040 Sft, వెస్ట్ ఫేస్, కార్ పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మకానికి కలదు. Ph: 9440577966
AJG-184880

➡ గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు, భగత్‌సింగ్ బొమ్మ దగ్గర, అగతవరప్పాడు, రెడీ టూ ఆక్యుపై 3BHK-2400 Sft, 2BHK - 1150 Sft, ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకం, సంప్రః 9490960449.
AA-738

➡ ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్ గుంటూరు పట్టణంలో శ్యామలనగర్ 8వ లైనులో గల "సాయి దత్త హైట్స్" నందు (నెం.302) కార్ పార్కింగ్, కబోర్డ్స్, పూర్తి ఫర్నిచర్ వస్తువులు అన్ని సదుపాయాలతో (Ready to Occupy) అమ్మకమునకు కలదు. డైరెక్ట్ పార్టీ వారికి ప్రాధాన్యం సెల్ : 9848238210
AJD-177360

అద్దెకు

➡ గుంటూరు సిటీలోని కమ్మ లేడీస్ హాస్టల్ ప్రక్కన కుందుల రోడ్ తూర్పు ఫేసింగ్ 1000 Sft. షాపులకు, ఆఫీసులకు అద్దెకు కలదు. సంప్రః 93969 43449.
AJG-184920

➡ ఏటుకూరు నుండి ప్రత్తిపాడు రోడ్డులో శాలిని డెవలపర్స్ వెంచర్ ముందు రెండు ఎకరాలు స్థలము నీటి వసతితో నర్సరీకి లీజుకు కలదు. సంప్రః 8886320128, 94410 44729.
AJG-184918

➡ Independent House at D-42, 7th line, SVN Colony, Guntur. 6 Rooms, attached bath. Contact : Raghunath, 9502973568.
AJG-184901

➡ గుంటూరు Hyd రోడ్ వెన్నాదేవికి దగ్గర తూర్పు ఉత్తరంగా గల 1.50ఎ. ఖాళీ స్థలము. రెండు గదులుతో కరెంట్ బోర్ నీళ్ళతో అద్దెకు కలదు. దాబా, హోటల్స్ స్కూల్స్, గోడౌన్స్‌కి ప్రాధాన్యత, సంప్రః 9440683843
AJG-184902

కమర్షియల్

➡ క్రమర్షియల్ రెంటుకు కలదు. క్లినిక్, ల్యాబ్, X-Ray మరియు ఫిజియోథెరపీకు అనువైన బిల్డింగ్ కలదు. కొత్తపేటలోని అక్షిని నర్సింగ్ హోమ్ దగ్గర 2000 చ॥గ॥ గ్రౌండ్ ఫ్లోర్ నందు కలదు. ఇరువైపుల రోడ్ సౌకర్యం కలదు. సంప్రః 9441065474.
AJG-184882

➡ గుంటూరు జిన్నాటవర్ సెంటర్‌లోని ది ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ నందు 2వ ఫ్లోర్లో 20X20 ఆఫీస్ స్పేస్ ఖాళీగా ఉన్నది. అద్దెకు కావలసిన వారు సంప్రదించండి : 0863-2220092.
AAA-8719

లీకేజీ సమస్యలా?

➡ బాత్ రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్రః 9642458892
AJG-184905

బిల్డింగ్ డిమాలిష్

➡ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. వెంటనే సంప్రః 97032 90782, 9700442419
SAAA-721

చెదల నివారణ

➡ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజార్, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213
SAAA-722

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

లావు, శ్రీధర్‌లపై చంద్రబాబు ప్రశంసలు

● కొమ్మాలపాటికి ఎమ్మెల్సీ పదవిస్తానని ప్రకటన



చంద్రబాబుతో లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం ప్రవీణ్

సత్తెనపల్లి, ఏప్రిల్ 6: క్రోసూరులో శనివారం జరిగిన సభలో చంద్రబాబు నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌లను ప్రశంసించారు. వివాదాలకు దూరంగా ఉంటూ, అభివృద్ధి కోసం పనిచేసే నేత లావు అని కొనియాడారు. అమరావతిని ధ్వంసం చేస్తుంటే సహించలేక జగన్‌తో ఇక చాలని బయటకు వచ్చిన వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలన్నారు. అదే నంబూరు శంకరరావు ఒక్కసారైనా అమరావతి గురించి మాట్లాడావా? అంటూ నిలదీశారు. 'లావు' మీద ప్రజల్లో ఉన్న విశ్వాసం, నమ్మకం సభలో ప్రస్ఫూటంగా కనిపిస్తోందన్నారు. ఆయనను ప్రజలంతా స్వీకరించారని సభలో వస్తున్న స్పందనే చెబుతోందన్నారు. పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పార్టీని కాపాడారని, పార్టీ కోసం కష్టపడ్డారన్నారు. శ్రీధర్ లాంటి నాయకుడు దొరకడం అదృష్టమన్నారు. తాను ఎక్కడా ఎవరికి ఫలానా పదవి ఇస్తానని చెప్పనని, అయితే ఇక్కడ శ్రీధర్‌కి ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పానంటే అది ఆయన ప్రత్యేకత అన్నారు. భాష్యం ప్రవీణ్ పేరు ప్రకటించిన తర్వాత శ్రీధర్ నా వద్దకు వచ్చి భారీ మెజార్టీతో ప్రవీణ్‌ని గెలిపించుకుని వస్తానన్నారు. అది కొమ్మాలపాటికి పార్టీ మీద ఉన్న విధేయతని అని ఆయన్ను ప్రశంసించారు.

చంద్రబాబుతోనే సాధ్యం : లావు

సాగు, తాగు నీటి కష్టాలకు పరిష్కారం గోదావరి, కృష్ణా అనుసంధానం చేయాలని, ఆ పని జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. జలజీవన్ మిషన్‌తో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేసుకుంటేనే పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తాయన్నారు. దుల్హన్ పథకం, బీసీలకు రక్షణ చట్టం తీసుకువస్తామని, 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తామన్నారు. ప్రతి రూపాయి దళితులకే ఖర్చు పెడతామని హామీ ఇచ్చారు.

బీసీలకు టిక్కెట్ ఇవ్వం పో అన్నారు

● ఎమ్మెల్సీ జంగా ఆవేదన



దాచేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

దాచేపల్లి, ఏప్రిల్6: నాలుగుసార్లు పోటీ చేశాను.. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను.. నాకు టిక్కెట్ ఇవ్వాలని వైసీపీ అధిష్ఠాన వర్గాన్ని అడిగితే నీకు టిక్కెట్ ఇవ్వం.. పో అన్నారని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తెలిపారు. శనివారం గుర్రం జాషువా, మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో జంగా మాట్లాడుతూ గురజాలలో గెలిచినా ఓడినా బీసీ సామాజికవర్గానికి టిక్కెట్ ఇవ్వాలని కోరామన్నారు. కానీ ఇప్పుడున్న కాసు మహేష్‌రెడ్డికే ఇస్తామని అధిష్ఠానం స్పష్టం చేసిందని తెలిపారు. బీసీలు సామాజికంగా ఎదగకూడదా, రాజకీయ ప్రాధాన్యత వారికి అవసరం లేదా అని జంగా ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 139 మంది బీసీ వర్గాల జీవన ప్రమాణం, విద్య, పలు అంశాలపై అధ్యయనం చేసి సీఎం జగన్‌కు నివేదిక అందజేశానన్నారు. జగన్ గెలుపుకు బీసీల ప్రధాన భూమిక పోషించాను. బీసీలకు పదవులిచ్చారు కానీ పదవులకు తగిన గౌరవం లేదు. నా ఆత్మగౌరవంపై దెబ్బకొట్టారు. నన్ను నమ్ముకున్న నా కార్యకర్తలను, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను అవమానపరిచి ఇబ్బంది పెట్టారు. ఈ విషయాలన్నీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని జంగా ఆవేదన వ్యక్తం చేశారు. నా తుదిశ్వాస వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీల గౌరవం కోసం పోరాటం చేస్తానన్నారు. ఆయనతో పాటు బడుగు బలహీనవర్గాల నాయకులు, పల్నాడు బలహీనవర్గాల ఐక్యవేదిక సభ్యులు ఉన్నారు. 150కి పైగా వివిధ వాహనాల్లో జంగా సత్తెనపల్లిలోని చంద్రబాబు సభకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు.

వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా

● చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో పెమ్మసాని



సమావేశంలో మాట్లాడుతున్న పెమ్మసాని, నసీర్, మాధవి

గుంటూరు, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరిస్తానని, చిన్న చిన్న వ్యాపారస్తులు పడే ఇబ్బందులకు పరిష్కార మార్గాలు చూపుతానని గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో శనివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కరూ ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ వన్‌టౌన్‌లో ప్రశాంతంగా జీవించే వ్యాపారస్తుల ఆస్తులను కొందరు నాయకులు కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఒక చేతకాని దద్దమ్మ పాలనలో గుంటూరు ప్రజల అవస్థలు పడుతున్నారన్నారు. పెమ్మసాని అడుగుజాడల్లో నడుస్తూ పెద్దవారికి తమ్ముడిగా చిన్నవారికి అన్నగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ అందరి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్(బాబు), గుంటూరు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఆతుకూరి ఆంజనేయులు, మిర్చి మార్కెట్ యార్డుమాజీ వైస్ ఛైర్మన్ కొత్తూరి వెంకట్, కార్పొరేటర్ పోతురాజు సమత, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జాతీయస్థాయి నాటికల పోటీలు

యడ్లపాడు, ఏప్రిల్ 6: కళలు, కళాపరిషత్‌లు, కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రకాశం, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలోని ఏడు కళాపరిషత్‌లతో కలిపి తెలుగు నాటక కళాపరిషత్‌ల సమ్మేళనం వేదిక గత ఏడాది డిసెంబరులో ఏర్పాటైంది. ఈ వేదిక ఏర్పడిన తరువాత తొలి సారిగా లింగారావుపాలెం కొండవీటి కళాపరిషత్, యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య కళాపరిషత్‌లు సంయుక్తంగా జాతీయస్థాయి నాటకోత్సవాలు నిర్వహిస్తున్నాయి. ఈ నెల 7 ఆదివారం నుంచి నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో భాగంగా 7, 8 తేదీలలో లింగారావుపాలెం జడ్పీ హైస్కూల్ ఆవరణలోని పోసాని సుబ్బారావు చౌదరి స్మారక కళావేదికపైన, 9, 10 తేదీలలో యడ్లపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కళాప్రాంగణంలోని ఎంవీ చౌదరి కళావేదికపైన నాటికల పోటీలను నిర్వహిస్తున్నారు. రోజు 8గంటల నుంచి రాత్రి 11గంటల వరకు మూడు ప్రదర్శనల చొప్పు న నాలుగు రోజులపాటు 12 నాటికలు ప్రదర్శితం అవుతాయని వేదిక, పుచ్చలపల్లి సుందరయ్య కళాపరిషత్ అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు, కొండవీటి కళాపరిషత్ అధ్యక్షుడు కట్టా శ్రీహరిలు తెలిపారు.

గోశాలకు ఇచ్చిన స్థలాన్ని కాసు అనుచరులు కాజేశారు

● మాతాపిత గోశాల నిర్వాహకులు పిచ్చయ్య



మాట్లాడుతున్న మాతాపితా గోశాల నిర్వాహకులు పసుపులేటి పిచ్చయ్య

దాచేపల్లి, ఏప్రిల్ 6: దాచేపల్లిలో తమకు కేటాయించిన స్థలాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అనుచరులు ఆన్‌లైన్‌లో తొలగించారని మాతాపిత గోశాల నిర్వాహకులు పసుపులేటి పిచ్చయ్య ఆరోపించారు. ఈ మేరకు సెల్‌ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. పట్టణంలోని ఎర్రగుంట నాము ప్రాంతంలో గోశాల నిర్వహణకు గత ఏడాది తహసీల్దారు వెంకటేశ్వరనాయక్ 3 ఎకరాల స్థలాన్ని మంజూరుచేశారని తెలిపారు. అయితే ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అనుచరులు ఆన్‌లైన్‌లో తొలగించారని తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వద్దకు పలుమార్లు తిరిగినా పట్టించుకోలేదని అన్నారు. గోవులకు అన్యాయం చేసిన కాసు మహేష్‌రెడ్డి ఓటు వేసి గెలిపించుకున్నా సామాన్య ప్రజలకు ఏమి న్యాయం చేస్తామని పిచ్చయ్య ప్రశ్నించారు.

వడదెబ్బకు వృద్ధురాలి మృతి

దాచేపల్లి, ఏప్రిల్ 6: వడదెబ్బకు వృద్ధురాలు మృతి చెందిన ఘటన దాచేపల్లిలో చోటు చేసుకుంది. పట్టణంలోని వడియరాజుల కాలనీకి చెందిన ఉప్పు రంగమ్మ(80) శనివారం ఎండధాటికి తుదిశ్వాస విడిచింది.

ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు మృతి

● దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా ఘటన

అమరావతి, ఏప్రిల్ 6: ఆలయాన్ని దర్శించుకుని తిరిగి వెళుతూ ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు మృతి చెందిన ఘటన మండలంలోని ఉంగుటూరు రోడ్‌లోగల కోల్డ్‌స్టోరేజి సమీపంలో జరిగింది. వివరాలలోకి వెళితే.. పెదకూరపాడు మండల పరిధిలోని కంభంపాడు గ్రామానికి చెందిన ఓ కుటుంబం శనివారం ఉదయం ట్రాక్టర్‌పై వెళ్లి అనంతవరంలోని వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. మధ్యాహ్నం సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ ట్రక్కు బోల్తాపడటంతో కె.సామ్రాజ్యం(65), ఆమె మనుమరాలు త్రివేణి(18) అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలినవారికి గాయాలు కాగా గుంటూరు ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. త్రివేణికి నెలరోజుల క్రితం వివాహం జరిగింది. సమాచా రం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పం చనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్రం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఉప్పటూరి సీతామహాలక్ష్మికి కన్నీటి వీడ్కోలు



ఉప్పటూరి సీతామహాలక్ష్మి అంతిమయాత్రలో పాల్గొన్న స్థానికులు

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 5: వేలాదిమంది అభిమానుల మధ్య మాజీ జడ్పీ టీసీ ఉప్పటూరి సీతామహలక్ష్మి భౌతిక కాయానికి కన్నీటి వీడ్కోలు పలికారు. శనివారం ఉదయం పుల్లడిగుంటలోని శ్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. కుమారుడు, ఎన్ఆర్ఐ ఉప్పటూరి రామ్‌చౌదరి ఆమె చితికి నిప్పంటించి అంత్యక్రియలు నిర్వహించారు. వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు మండల గ్రామాల నుంచి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఆమె ద్వారా వివిధ రూపాల్లో సహాయం పొందిన వారు సైతం భారీగా తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు. కుమారుడు రామ్‌చౌదరి, భర్త చినరాములు ప్రోత్సాహంతో అడిగినవారికి కాదనకుండా తోడ్పాటునందించడంతో ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని అంతిమయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరు వాఖ్యానించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.90 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	154, 163,174
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

బాపట్ల వార్తలు



కరపత్రాలను అందజేస్తున్న వేగేశన హరికుమారి, తనయుడు రాకేష్‌వర్మ పార్టీశ్రేణులు

వేగేశన కోసం సతీమణి, తనయుడు ప్రచారం

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 6 : భర్త గెలుపు కోసం సతీమణి, తండ్రి గెలుపు కొరకు తనయుడు ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ విజయాన్ని కాంక్షిస్తూ కొత్తపాలెం గ్రామపంచాయతీలోని వివిధ గ్రామాలలో శనివారం సాయంత్రం వేగేశన నరేంద్రవర్మ సతీమణి వేగేశన హరికుమారి, తనయుడు రాకేష్‌వర్మ సంయుక్తంగా గ్రామ, మండల పార్టీ నాయకులు, తెలుగు మహిళలతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరు సహకరించి వేగేశన నరేంద్రవర్మను గెలపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తొలుత గ్రామంలో గ్రామదేవతకు పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అప్జల్, టీడీపీ బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఖాశీం, మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కలకోట కిషోర్‌రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు కనుమూరి సాంబమూర్తిరాజు, మోదుగుల శంకరరెడ్డి, మాజీ ఎంపీపీ బొలగాని సులోచన నారాయణ, పార్టీనాయకులు కలకోట చక్రధర్‌రెడ్డి, యేమినేని శ్రీనివాసరావు, కొత్తపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు స్వామిరెడ్డి, మాజీ సర్పంచ్ దోమా నాగేశ్వరరెడ్డి, నాని, మధుబాబు, టీడీపీ సీనియర్ నాయకుడు లక్కంరాజు వెంకటపతిరాజు, భవనం సుబ్బారెడ్డి, చందోలు గ్రామ టీడీపీ యువనాయకులు సయ్యద్ నిజాం, చందోలు గ్రామ టీడీపీ అధ్యక్షుడు మహ్మద్ రజాక్, మండల మైనార్టీ నాయకులు షేక్ మీరా, పార్టీ నాయకులు, తెలుగు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిరపాలన సాధ్యం

- మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల ఏప్రిల్ 6 : భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర పాలన సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ బీజేపీ నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్ స్పష్టం చేశారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆవిర్భావ వేడుక జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి అన్నం సతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఎన్డీయే కూటమికి 400 స్థానాలకు మించి వస్తాయన్నారు. మరోసారి నరేంద్రమోదీ ప్రధానమంత్రి అవ్వటం ఖాయమన్నారు. దక్షిణ భారతదేశం వైపు బీజేపీ దృష్టి పెట్టిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా బీజేపీ సీట్లు సాధించటం తథ్యమన్నారు. బీజేపీ అభివృద్ధిలో భాగంగా టీడీపీ, జనసేనతో కలిసి ముందుకెళుతుందన్నారు. ఎన్నికలలో పోటీచేసే అవకాశం రాలేదని నిరాశపడేదిలేదన్నారు. బీజేపీతోనే రాజకీయ భవిష్యత్తు అని నమ్మిన వ్యక్తిగా పని చేస్తున్నానన్నారు. అధిష్ఠానం నిర్ణయం ప్రకారం బాపట్ల జిల్లాలో కూటమి అభ్యర్థుల విజయం కోసం పని చేస్తానని, ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ హ్యాట్రిక్ సాధించటం ఖాయమన్నారు. పొత్తులో భాగంగా పోటీ చేస్తున్న వారిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణ గణేష్, జిల్లా ఇన్‌చార్జి పులి కృష్ణారెడ్డి, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు నాసిన మణికుమార్, బ్రహ్మాండం బాలనారాయణ, తిరుపతయ్య, మణియాదవ్, మామిడి రమేష్, రామకృష్ణ, కరీముల్లా, సీనియర్ నాయకులు బి.బాబునాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్

వివేకా హత్యపై ఇద్దరు చెల్లెళ్లకు జగన్ సమాధానం చెప్పాలి : కొల్లా

బాపట్లటౌన్, ఏప్రిల్ 6 : వివేకా హత్యపై ఇద్దరు చెల్లెళ్ళకు ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పాలని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి డిమాండ్ చేశారు. ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడుతూ సీబీఐ అనేక ఆధారాలతో వివేకానందరెడ్డి దారుణ హత్య వెనుక ఎంపీ అవినాష్‌రెడ్డి ఉన్నారని ధ్రువీకరిస్తున్నా సీఎం జగన్ అతనిని కాపాడుతూ మరలా తిరిగి ఎంపీ టిక్కెట్టు ఇచ్చి గెలిపించేందుకు కృషి చేస్తూ హంతకుల పక్షాన నిలబడిన జగన్, అవినాష్‌లను ఓడించాలని షర్మిల చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పాలన్నారు. వివేకా హత్య ఎవరు చేశారో కడప ప్రజలందరికీ తెలుసు అని ముఖ్యమంత్రి జగన్ బహిరంగ సభలో మాట్లాడటం అరాచకపాలనకు నిదర్శనమన్నారు. సొంత బాబాయి హత్య జరిగి ఐదేళ్ళు అవుతున్నప్పటికీ ముఖ్యమంత్రి పదవిలో ఉండి హంతకులను శిక్షించలేని జగన్ రాష్ట్రానికి ఏమి ప్రయోజనం చేస్తాడని కొల్లా అన్నారు.

క్యాంపస్ సెలక్షన్‌లో 20 మంది విద్యార్థుల ఎంపిక

బాపట్ల, ఏప్రిల్ 6 : బాపట్ల పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం కుమార్ పంప్స్ అండ్ మోటర్స్ వారు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ టి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెలక్షన్స్‌లో 20 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ముప్పలనేని శ్రీనివాసరావు, మానం నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామ్మోహనరావు, గెల్లి దిలీప్, కరస్పాండెంట్ కొమ్మినేని హరిపద్మ ప్రసాద్, కోశాధికారి టి.రామకృష్ణ అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



క్యాంపస్ సెలక్షన్‌లో ఎంపికైన విద్యార్థులతో నిర్వాహకులు

కుట్టుమిషన్ రిపేరుపై శిక్షణ

బాపట్ల, ఏప్రిల్ 6 : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్‌బులిటీ ఆధ్వర్యంలో శనివారం కుట్టుమిషన్ రిపేరుపై ఒకరోజు శిక్షణ నిర్వహించారు. స్థానిక శీలంవారిపాలెంలో సేవాభారతి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వెంకటరత్నం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ద్వారా విద్యతోపాటు సామాజిక అభివృద్ధికి పాటుపడాలనే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్‌బులిటీ విభాగం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దీని ద్వారా సమాజంలో మహిళల అభ్యున్నతికి అనేక వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ సిబ్బంది, వై.సాయిలీల, ఎన్.శ్యామల, శిక్షకులు ఎస్‌కే కరీముల్లా, సేవాభారతి సిబ్బంది రామకోటేశ్వరరావు, ఎన్.శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో చంద్రన్న పాలనవస్తుంది

- తీరప్రాంత వాసుల సమస్యలన్నీ తీరిపోతాయి
- టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి అభ్యర్థి వేగేశన



ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, ఏప్రిల్ 6 : బాపట్లలో తెలుగుదేశం జెండా ఎగురవేస్తాం.. రాష్ట్రంలో చంద్రన్న పాలన వస్తుంది.. తీరప్రాంత వాసుల సమస్యలన్నీ తీరిపోతాయని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు. బాపట్ల మండలం అడవి గ్రామపంచాయతీలోని కృపానగర్, సునామీకాలనీ, దాన్వాయ్‌పేట, అడవిపల్లెపాలెం, రామాపురం, కొత్తఓడరేవు, రామచంద్రపురం, పాండురంగాపురం గ్రామాలలో శనివారం సాయంత్రం నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. మహిళలు హారతులు పట్టారు. మత్స్యకారులకు కమ్యూనిటీ హాలు మరమ్మతులు, కల్యాణ మండపం, మర పడవల కొరకు డీజిల్ బంకు, పిల్లలు చదువుకునేందుకు స్కూల్, రోడ్లు, నివేశన స్థలాలు ఇవ్వాలని ఆయా ప్రాంత మత్స్యకారులు నరేంద్రవర్మకు విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మీరంతా ఐకమత్యంగా ఉంటే అందరికీ స్థలాలు ఇచ్చే ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. రెండు దశాబ్దాలు తర్వాత బాపట్లలో తెలుగుదేశం విజయం సాధిస్తున్నదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ప్రతి మత్స్యకారుడికి ఇల్లు నిర్మిస్తామన్నారు. టీడీపీ పాలనలోనే తీరప్రాంతంలోని మత్స్యకారుల కుటుంబాలకు మేలు జరిగిందన్నారు. మత్స్యకారులంతా తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని ఆయన కోరారు. తీరప్రాంతంలోనే డీజిల్ బంకు ఏర్పాటు చేసి సబ్సిడీపై డీజిల్‌ను అందించే ఏర్పాటు చేస్తామన్నారు. తీరప్రాంతం మొత్తం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని నరేంద్రవర్మ హామీనిచ్చారు. తీరంలో నివసిస్తున్న వారందరికి పట్టాలిప్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి, నాయకులు ఎండి మొహిద్దీన్‌బేగ్, మాజీ ఎంపీపీ దాసరి యోహాను, గుడిపూడి సర్పంచ్ హనుమాన్‌జి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులకు భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలి

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 6 : చందోలు గ్రామ టీడీపీ యువనాయకులు సయ్యద్ నిజాంతో గ్రామ టీడీపీ తీరుతెన్నులపై బాపట్ల నియోజకవర్గ టీడీపీ,బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని చందోలు గ్రామంలో సయ్యద్ నిజాం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, రంజాన్‌తోఫా కార్యక్రమానికి విచ్చేసిన వేగేశన నరేంద్రవర్మ నిజాంతో పలు రాజకీయ అంశాలు గురించి చర్చించారు. వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ఎన్నికలలో వ్యక్తిగత విబేధాలు పక్కన పెట్టి టీడీపీకి భారీ మెజార్టీ వచ్చే విధంగా సమష్టిగా కృషి చేయాలన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం స్థానిక టీడీపీ నాయకులు ఐకమత్యంతో పని చేయాలన్నారు. చందోలు గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని నరేంద్రవర్మ కోరారు.



నరేంద్రవర్మకు హారతులు పడుతున్న మహిళలు



తీరవాసుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న వేగేశన నరేంద్రవర్మ

చంద్రబాబుకే సీఎం పీఠం ఎక్కే అర్హత ఉంది

- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

చుండూరు ఏప్రిల్ 6 : ప్రజలు ఎప్పుడూ రాష్ట్ర ఉన్నతిని, అభివృద్ధిని ఆశిస్తారు.. అంతే కాని రక్తపు మరకల పాలన కాదు అని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. శనివారం రాత్రి మందూరు, పెదగాదెలవర్రులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపే దక్షత, సమర్థత, పరిపాలన పటిమ, ముందు చూపు కలిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడు అన్నారు. అలాంటి చంద్రబాబునాయుడుకే సీఎం పీఠం ఎక్కే అర్హత ఉందని రాష్ట్ర ప్రజలు ఇప్పటికే నిర్ణయానికి వచ్చారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పాలనలో సంక్షేమ, అభివృద్ధి పాలన పరిడవిల్లితే జగన్ పాలనలో ఫ్యాక్షనిస్టు, కసాయి తనానికి రాష్ట్రాన్ని బలితీసుకున్నారన్నారు. ఈ ఐదు సంవత్సరాల పాలనా కాలంలో తీర్చలేనంత అప్పులు చేసి గుర్తుకొచ్చినప్పుడు బటన్ నొక్కి ఇదే సంక్షేమం అంటున్నాడని, రాష్ట్రంలో ఒక్కరోడ్డు వేసిన పాపాన పోలేదన్నారు. ఉన్న రోడ్లు కూడా చెరువులుగా మార్చాడు. జగన్ పాలనలో ఆరు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారు. రైతు, విద్యావంతుల బాధలు వర్ణనాతీతం. వీరు జగన్‌కు ఎందుకు అధికార పగ్గాలు అప్పగించామని బాధను వ్యక్తం చేస్తున్నారని, ఇప్పుడు జగన్‌కి అమ్మ, చెల్లి, బాబాయి అక్కర్లేదు.



ప్రత్యేక వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తున్న ఆనందబాబు

దోపిడీ ఒక్కటే పరమావధిగా పాలన సాగించాడు. వ్యవస్థలతో ఆడుకుంటూ తన క్రూరమైన పాలనతో పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. ఈ పాలనకు శాశ్వత ముగింపు పలికి సంక్షేమ అభివృద్ధి పథంలో నడిచే రాష్ట్రాన్ని పునఃనిర్మించుకుందామని ఆనందబాబు తెలిపారు. దీనికి ప్రతి ఓటరు టీడీపీకి ఓటు వేసి రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలుగుదేశం జెండా నీడకు చేరారు. పెదగాదెలవర్రు సర్పంచ్ కల్లూరి రమాదేవి, వేణుమాధవ్, సాయిరాజ్, తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో ఒక్క మట్టి రోడ్డు కూడా లేకుండా సిమెంటు రోడ్లు వేసిన ఘనత ఆనాడు మంత్రిగా ఉన్న ఆనందబాబుకే దక్కుతుందని గుర్తు చేశారు. చివరికి స్మశానానికి వెళ్ళే రోడ్డు సిమెంటు రోడ్డు వేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, వీఎస్‌కె ప్రసాద్, ఎల్లారెడ్డి, జొన్నకూటి సాంబశివరావు, రెడ్డి ధనుంజయ, దేవిరెడ్డి నాగేశ్వరరావు, కేశం శ్రీనివాసరావు, పిల్లి ప్రకాష్, నాళం సుధాకర్, చెక్కా పిచ్చయ్య, యాసం జగదీష్, రెడ్డి గోపి, ఉష, మహేష్, కాశిం, శ్రీమాన్, జనసేన మండలాధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామమూర్తి, జిల్లా నాయకులు బోడియ్య, యాసం జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



వీధి వీధిన ఆనందబాబుకు హారతులు ఇస్తున్న మహిళలు

అధిక సామర్థ్యం కల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

కొల్లూరు, ఏప్రిల్ 6 : కొల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అధిక సామర్థ్యం కల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చినట్లు తెనాలి డివిజన్ ఈఈ వివై చిరంజీవి తెలిపారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం 3.15 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 5 ఎంవిఏ సామర్థ్యం కలిగిన నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను యంత్రాలు, సిబ్బందితో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని వల్ల కొల్లూరు సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా పొందుతున్న గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన సరఫరా అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ ఈఈ సిహెచ్ వెంకటేశ్వరరావు, డీఈఈ తేజోపంత్, ఏఈ సుధాకరబాబు, కొల్లిపర డీఈఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.3 లక్షలు స్వాధీనం

వేమూరు, ఏప్రిల్ 6 : మండలంలోని జంపని గ్రామ శివారు యడవూరు చెక్‌పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం నిర్వహించిన వాహన తనిఖీల్లో రూ.3 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. తెనాలి నుంచి కొల్లూరుకు వెళుతున్న బోధపాటి సుబ్రహ్మణ్యం ద్విచక్ర వాహనంలో రూ.3 లక్షలు తీసుకువెళుతున్నాడు. తనిఖీల్లో సిబ్బంది ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. సిఐ రామకృష్ణ పర్యవేక్షణలో స్వాధీనం చేసుకున్న డబ్బును సంబంధిత వివరాలను నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంతరాయుడు దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని సంబంధిత నగదును జిల్లా ఫ్లయింగ్ కమిటీకి పంపినట్లు ఎస్సై వివరించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు : వ్యక్తికి గాయాలు

కొల్లూరు, ఏప్రిల్ 6 : ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో వాహన చోదకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని దోనేపూడి వద్ద లంక గ్రామాల నుంచి వస్తున్న ఓ ద్విచక్ర వాహనదారుడు కోటిపల్లి వైపు వెళుతుండగా వెల్లటూరు నుంచి వస్తున్న కారు ఢీకొని కారు కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 అంబులెన్స్‌కి సమాచారం అందించి చికిత్స నిమిత్తం తెనాలి వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగిన విషయాన్ని కొల్లూరు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద తీరుతెన్నులను పరిశీలించారు.

పాతనందాయపాలెంలో కేంద్ర బలగాల ప్రదర్శన

కర్లపాలెం, ఏప్రిల్ 6 : మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సమస్యాత్మక గ్రామాలైన పలు గ్రామాలలో శనివారం ట్రైనీ డీఎస్పీ విద్యశ్రీ, ఎస్సై జనార్దన్‌ల ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్ కేంద్ర బలగాలు పాతనందాయపాలెం, గణపవరం, యాజలి, కర్లపాలెం గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు సీఐ హజరత్‌బాబు ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఆయా గ్రామాలలో పలు వాహనాల తనిఖీ నిర్వహించారు.

కొల్లూరులో ఆనందబాబు విజయం కోరుతూ ప్రచారం

కొల్లూరు, ఏప్రిల్ 6 : వేమూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు తరుపున ఆయా పార్టీల నాయకులు ప్రచారం నిర్వహించారు. కొల్లూరులో శనివారం టీడీపీ నాయకులు ఎంప్లాయీస్ రిక్రియేషన్ క్లబ్ నుంచి తరలి వెళ్లి లాకు సెంటర్ వద్ద వినాయకుని గుడిలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారం ప్రారంభించారు. మహిళలు ఈ సందర్భంగా హారతులు ఇచ్చి ప్రచారానికి స్వాగతం పలికారు. టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ బాబు సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ప్రచార కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, జనసేన మండల కన్వీనర్ బొందలపాటి చలమయ్య, పార్టీ నాయకులు యలవర్తి కోటేశ్వరరావు, సుంకర రాంబాబు, కొడాలి నారాయణ, గుమ్మడి శివ, ఎన్నారై మణికంఠ, కొత్తపల్లి మధు, కాసరనేని మోహన్, వెలివెల శ్రీరాములు, సుంకర రాంప్రసాద్, గొరికపూడి ప్రసాద్, వేములపల్లి మోహనకృష్ణ, జీఎల్‌జీ భగవాన్, కోగంటి శివవెంకటేశ్వరరావు, దూళిపూడి కృష్ణ, రావుల రమేష్, గోగినేని వెంకటేష్, మున్నంగి విజయ్, శిగిలిశెట్టి రాఘవరావు, తుమ్మల బాపయ్య చౌదరి, దొడ్డపనేని వెంకటేశ్వరరావు, తోట సాంబయ్య పులివర్తి నాంచారయ్య, ఆలూరి సుందరరావు, పోతార్లంక కుటుంబరావు, జొన్నలగడ్డ దనుంజయ్, తలశిల పండబ్బాయి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కుచ్చెళ్లపాడులో...

వేమూరు, ఏప్రిల్ 6 : మండలంలోని కుచ్చెళ్ళపాడు గ్రామంలో శనివారం రాత్రి జనసేన, టీడీపీలు సంయుక్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబును గెలిపించాలని ఓటర్లను నాయకులు కోరారు. చంద్రబాబు విడుదల చేసిన మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజుల వెంకట సుబ్బయ్య, టీడీపీ బీసీ సంఘం నాయకులు తులం రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ తాడికొండ సుధీర్‌బాబు, విష్ణుమొలకల అంజనేయులు, జనసేన పార్టీ నాయకులు గాజుల తిరుమలరావు, ధర్మేంద్ర, తాడికొండ వెంకటేశ్వరరావు, రాజారావు పాల్గొన్నారు.

బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ : మల్లికార్జునరావు

అమృతలూరు, ఏప్రిల్ 6 : బీసీలకు 50 సంవత్సరాలకు పెన్షన్ అందిస్తామని, అది కూడా నెలకు రూ.4 వేలని, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని బీసీ నాయకులు బట్టు మల్లికార్జునరావు తెలిపారు. శనివారం యడవూరులో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. యలవర్తి బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మల్లికార్జునరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్‌రెడ్డి రద్దు చేసిన 30 పథకాలను తిరిగి ప్రారంభిస్తామన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం 75 వేల కోట్లు సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిందన్నారు. కార్యక్రమంలో శరణుగిరి, బొంతా అంజనేయులు, రాఘవరావు, వేల్పూరి రామస్వామి, రాయన ప్రసాద్, రాజారావు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సులు కోసం బాపట్ల పాతబస్టాండ్‌లో పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు

బస్సులన్నీ కావలి సీఎం సభకు

- ఇక్కట్లు పడిన ప్రయాణికులు

బాపట్ల, ఏప్రిల్ 6 : మేమంతా సిద్ధం బస్సుయాత్రలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కావలిలో నిర్వహించిన సభకు జనాన్ని తరలించేందుకు బాపట్ల ఆర్టీసీ డిపో నుంచి 26 బస్సులు తీసుకెళ్ళారు. డిపో పరిధిలో మొత్తం 41 సర్వీస్‌లుండగా అందులో 24 ఆర్డినరీలు, రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులను తీసుకెళ్ళటంతో కేవలం 15 బస్సులు మాత్రమే అన్నిరూట్‌లలో తిరగాల్సి వచ్చింది. దీనివల్ల గంటకు ఒక బస్సు కూడా రాక ప్రయాణికులు పడ్డ ఇక్కట్లు వర్ణనాతీతం. ప్రతిసారి సిద్ధమంటూ బస్సులన్నీ తీసుకెళ్ళటం వల్ల ప్రయాణికులు పడేపాట్లుతో తీవ్ర విమర్శ చేస్తున్నారు. బాపట్ల కొత్తబస్టాండ్, పాతబస్టాండ్ కూడలిలో ప్రయాణికులు పెద్ద ఎత్తున గంటల కొద్ది నిలబడి వేచిచూడాల్సిన పరిస్థితిని నెలకొంది. కనీసం ప్రయాణికులు కూర్చొనేందుకు కూడా ఇక్కడ సరైన బస్సుషెల్టర్ లేకపోవటం వల్ల రోడ్ల మీదే విద్యార్థులు, ప్రయాణికులు వేచిచూడాల్సి వచ్చింది. దీనిని ఆసరాగా తీసుకొని ఆటోవాళ్ళు ప్రయాణికులను తీసుకెళ్ళేందుకు అధిక మొత్తంలో ఛార్జీ వసూలు చేశారు. ఇదేవిధంగా నియోజకవర్గంలోని కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలలో కూడా ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

ఎన్నికల ప్రచారంలో వలంటీర్లు, యానిమేటర్లు



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యానిమేటర్ సునీత

అమృతలూరు, ఏప్రిల్ 6 : ఎన్నికల సంఘం ఆదేశాలను లెక్క చేయకుండా వలంటీర్లు, యానిమేటర్లు అధికార పార్టీ ప్రచారంలో పాల్గొంటున్నారు. మండల పరిధిలోని తురుమెళ్ళలో శనివారం వేమూరు వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు కుమారుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో స్థానిక యానిమేటర్ బేతాళ సునీత, వలంటీర్లు ముక్కాల మురళీకృష్ణ, లింగాబత్తుని స్వప్న పాల్గొన్నారు. అధికార పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఓటర్లను ప్రభావితం చేసే పనిలో ఉన్నారు. వలంటీర్లు ఎవరైనా రాజీనామాలు చేశారా అని పంచాయతీ కార్యదర్శి కొండ్రు మాంచాలను వివరణ కోరగా ఏవరూ రాజీనామాలు చేయలేదని తెలిపారు.

అమృతలూరులో వలంటీర్ తొలగింపు

ఎన్నికల నియమావళికి విరుద్ధంగా రాజకీయ పార్టీ ప్రచారంలో పాల్గొన్న వలంటీర్ నూతక్కి పద్మశ్రీని వలంటీర్ విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీవో స్వరూపారాణి శనివారం తెలిపారు. పద్మశ్రీపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

వేమూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిపై కేసు?

అమృతలూరు, ఏప్రిల్ 6 : వేమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబుపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఇటీవల ఆయన కూచిపూడి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్నారైలను బెదిరిస్తూ చేసిన వ్యాఖ్యలు పత్రికలతోపాటు, సోషల్ మీడియాలో వచ్చాయి. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించడంతో తహసీల్దార్ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దీనిపై స్థానిక ఎస్ఐను సంప్రదించగా ఎలాంటి కేసు నమోదు కాలేదన్నారు.

ఓటు విలువ తెలుసుకోవాలి : ఆర్డీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో హేలా షారాన్ తదితరులు

చెరుకుపల్లి, ఏప్రిల్ 6 : ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని ఆర్డీవో బీఎస్ హేలా షారాన్ అన్నారు. గుళ్ళపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన ఓటర్ల అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని వివరించారు. ఓటు ప్రాముఖ్యతను తెలుసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం గుళ్ళపల్లి కోర్ సెంటర్‌లో పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన తాగునీటి చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, ఎంపీడీవో శ్రీరామమూర్తి ఆర్ఐ మౌనిక, పంచాయతీ కార్యదర్శి విజయబాబు, వీఆర్‌వోలు, రమేష్, శ్రావణకుమార్ పాల్గొన్నారు.

సఖి పోలింగ్ కేంద్రం ప్రారంభం

రేపల్లె, ఏప్రిల్ 6 : భారత ప్రభుత్వం కల్పించిన తమ ఓటు హక్కును స్వేచ్ఛగా మహిళలు వినియోగించుకోవాలని రేపల్లె ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేలా షారాన్ అన్నారు. మండలంలోని పెనుమూడి గ్రామంలో సఖి ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులంతా పాల్గొని సఖి ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం మోడల్ పోలింగ్ స్టేషన్‌లో ఈవీఎంలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్‌వోలు, వీఆర్ఏలు, కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

ఆనందబాబు గెలుపు కోసం అఖిలేశ్ విస్తృత ప్రచారం

భట్టిప్రోలు, ఏప్రిల్ 6 : కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు గెలుపు కోసం తనయుడు డాక్టర్ అఖిలేశ్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా మండలంలోని సూరేపల్లి పంచాయితీ పరిధిలోని తాతావారిపాలెంలో శనివారం రాత్రి జరిగిన ప్రచారంలో అఖిలేశ్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను సమగ్రంగా ప్రజలకు వివరిస్తున్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఆనందబాబుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆనందబాబును భారీ మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధిని చేసి చూపిస్తామని అఖిలేశ్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వాకా శేషబాబు, మాజీ ఎంపీపీ వాకా సుధ, నాయకులు గోవర్ధనగిరి సుధాకర్, బొర్రా శరాబంది, గోవర్ధనగిరి నవీన్, రవిచంద్ర పాల్గొన్నారు.



మండలంలోని తాతావారిపాలెంలో ప్రచారంలో పాల్గొన్న అఖిలేశ్

అంగన్‌వాడీ కేంద్రంలో శిశు పరిరక్షణ వేడుకలు

కర్లపాలెం, ఏప్రిల్ 6 : కర్లపాలెంలోని మూడవ అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో శైలజ ఆధ్వర్యంలో బాల్యారంబ శిశు పరిరక్షణ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు సీడీపీవో శైలజ అక్షరాభ్యాసం చేశారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లల్లో జరిగే ఆరు అభివృద్ధిలు గురించి తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎం.నాగమల్లేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు బి.నాగలక్ష్మి, డి.అనురాధ తల్లులు పాల్గొన్నారు.

అరాచక పాలనను అంతమొందించాలి

» ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, ఏప్రిల్ 6: పర్చూరు ప్రజలే నా బలం, బలగమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రశాంతమైన పర్చూరే తన లక్ష్యమని చెప్పారు. శనివారం పర్చూరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి అశాంతికి తావులేకుండా హింసా సంస్కృతికి చరమగీతం పలుకుదామన్నారు. ప్రజలందరికీ ఏకష్టమొచ్చినా అండగా ఉంటానని చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే తన లక్ష్యమన్నారు. భారీ మెజారిటీ లక్ష్యంగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో పార్టీ నాయకులతో ఎన్నికల వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నాయకులకు పలు సూచనలు చేశారు. పార్టీ నాయకులంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం జనసేన, బీజేపీ కూటమి నాయకులంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.

కలిసికట్టుగా కూటమి గెలుపునకు కృషిచేయాలి

మార్టూరు, ఏప్రిల్ 6: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలుపునకు కలిసికట్టుగా కృషిచేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని పలుగ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతున్నది. ఇప్పటికే మార్టూరు, కోనంకి, కోలలపూడి, జొన్నతాళి, తదితర గ్రామాల నుంచి వైసీపీ మద్దతు దారులు, నాయకులు టీడీపీలో చేరారు. శనివారం మండలంలోని చిమ్మిరిబండ గ్రామానికి చెందిన ఎస్సీ నాయకులు దుడ్డు అయ్యన్న, దుడ్డు ఇమ్మాను యేలు, తాళ్లూరి పవన్ కుమార్, తాళ్లూరి నందయ్య తదితర కుటుంబాలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఏలూరి మాట్లాడుతూ అందరూ కలిసి ఐక్యంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాగా, మార్టూరు గ్రామానికి చెందిన వైసీపీ మద్దతుదారులైన కాపు నేతలు రెండు రోజులక్రితం భారీగా తెలుగుదేశం పార్టీలో చేరిన విషయం విదితమే. శనివారం కూడా బలరాం కాలనీ సమీపంలోని మరికొంత మంది కాపు కుటుంబాల నాయకులు పార్టీలో చేరారు. క్యాంపు కార్యాలయంలో ఏలూరి సాంబశి వరావు సమక్షంలో వారు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పెంట్యాల కాశి, పెంట్యాల రమేష్, రామిశెట్టి వెం కటనారాయణ, పానుగంటి హనుమంతరావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాపు సంఘం నాయకుడు సకల అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మార్టూరులో ఎన్నికల ప్రచారం

మార్టూరు, ఏప్రిల్ 6: రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి.. పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు భారీ మెజారిటీతో విజయం సాధించాలని కో రుతూ శనివారం రాత్రి మార్టూరులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మండ ల పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కామినేని జనార్దన్, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు ఉప్పుటూరు రమాదేవి, తదితరుల పర్యవేక్షణలో సుగాలి కాలనీ నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కాలనీలో ఇంటింటా తిరుగుతూ టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో షేక్ రజాక్, కమ్మ శివనాగేశ్వరరావు, తొట్టెంపూడి భుజంగరావు, కన్నెగంటి శ్రీను, జంపని శ్రీను, కాకోలు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణలో పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి



ఏలూరి సమక్షంలో పార్టీలో చేరిన చిమ్మిరిబండ వైసీపీ నాయకులు

20 కుటుంబాలు టీడీపీ లో చేరిక

మార్టూరు, ఏప్రిల్ 6: మండలంలోని నాగరాజుపల్లి గ్రామం నుంచి వైసీపీ మద్దతుదారులైన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ముప్వా వెంకటేశ్వర్లు, పసుపులేటి రాంబాబు, చొప్పరపు హరిబాబు, బద్దేటి వెంకటేశ్వర్లు, మిరియాల శ్రీనివాసరావు, బడేటి వెంకట్రావు, తెల్లపాటి అంకమ్మ రావు, బద్దేటి వెంకటేష్, కుందేటి నాగేశ్వరరావు, మిరియాల ఏడుకొండలు, సత్తెనపల్లి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు. అలాగే, పసుపులేటి రామాంజనేయులు, అన్నంగి లక్ష్మీనారాయణ, కొండెబోయిన హరికేశవ, షేక్ ముస్తాఫా, మాగులూరి పెదవెంకయ్య, కుదుములపల్లి రామారావు, కల్లేపల్లి కృష్ణంరాజు, కుదుములపల్లి బాలకృష్ణ, కోటగిరి హరిబాబు తదితరులు పార్టీలో చేరారు.

అరాచక వైసీపీని సాగనంపాలి

పర్చూరు, ఏప్రిల్ 6: అరాచక వైసీపీని సాగనంపేందుకు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి కట్టాయని ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం పర్చూరు దళిత కాలనీలో కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. కూటమి అభ్యర్థి ఏలూరి సాంశివరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, కొల్లా శివరాంప్రసాద్, కొండ్రగుంటి శివనాగేశ్వరరావు, మార్క్, వడ్డెముక్కల అబ్రహం, గడ్డిపాటి శ్రీనివాసరావు, జనసేన నాయకులు కారంపూడి సందీప్ తేజ, మణి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీలకు గుర్తింపు



జయహో బీసీ సదస్సులో మట్లాడుతున్న గుంజి వెంకట్రావు

యద్దనపూడి(మార్టూరు), ఏప్రిల్ 6: తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీ నాయకులకు, కుటుంబాలకు గుర్తింపు వచ్చిందని ఆపార్టీ రాష్ట్ర బీసీ నాయకుడు గుంజి వెంకట్రావు అన్నారు. శనివారం రాత్రి యద్దనపూడి మండలం యనమదల గ్రామంలో జరిగిన జయహో బీసీ సదస్సుకు టీడీపీ మండల అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంజి వెంకట్రావు మాట్లాడుతూ బీసీ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాజకీయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను కల్పించినట్టు చెప్పారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. బీసీలు అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి పాలన తో వైసీపీ అరాచక పాలనకు అంతం పలుకుదామన్నారు. పర్చూరు నియోజకవర్గ బీసీ నాయకులు శివరాత్రి శ్రీను మాట్లాడుతూ పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును భారీ మెజారిటీతో గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పోలూరి సింగయ్య, గుదే తారకరామారావు, రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, బోయపాటి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని యువకుడికి గాయాలు

చీరాలటౌన్, ఏప్రిల్ 6: ప్రయివేట్ స్కూల్ బస్సు ఢీకొని యువకుడు గాయపడిన సంఘటన శనివారం మండల పరిధిలోని విజయనగర్ కాలనీలో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. ఈపూరుపాలెంకు చెందిన ప్రయివేట్ స్కూల్ బస్ మధ్యాహ్నం సమయంలో పిల్లలను దించేందుకు కాలనీకి వచ్చింది. అనంతరం రివర్స్ చేసుకునే సమయంలో ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన రిషిత్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఢీకొంది. ప్రమాదంలో అతను క్రిందపడగా కంటికి రక్తగాయమైంది. స్థానికులు సపర్యలు చేసి చీరాలలోని ఓప్రయివేట్ వైద్యశాలకు తరలించారు.

ఆటో ఢీకొని..

మార్టూరు, ఏప్రిల్ 6: మండల పరిదిలో కోనంకి - ఇసుకదర్శి గ్రామాల మధ్య జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన సుఖదేవ్ అనే యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. అతనిని హైవే అంబులెన్స్‌లో ఒంగోలులోని రిమ్స్‌కు తరలించారు. కోనంకి గ్రామంలో మిఠాయి బండి పెట్టుకొని వ్యాపారం చేసుకునే సుఖదేవ్ మధ్యాహ్న సమయంలో మిఠాయి బండిని నెట్టుకుంటూ ఇసుక దర్శి గ్రామానికి వస్తున్నాడు. ఈక్రమంలో వెనుక వైపు నుంచి మూడు చక్రాల ఆటో వేగంగా మిఠాయి బండిని ఢీకొంది.

ఈప్రమాదంలో మిఠాయి బండి రోడ్డుపై పడిపోగా సుఖదేవ్‌కు తీవ్రగాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లి పోయాడు. మిఠాయి బండి పూర్తిగా దెబ్బతింది. అందులోని మిఠాయిలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి బాధితుడిని హైవే అంబులెన్స్‌లో ఒంగోలుకు తరలించారు.

అత్తపై అల్లుడు దాడి.. తీవ్రగాయాలు

అద్దంకి, ఏప్రిల్ 6: అత్తపై అల్లుడు రోకలిబండతో దాడి చేయటంతో తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పలపాడులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కుటుంబకలహాల నేపథ్యంలో భార్య ప్రసన్న కొంతకాలంగా పుట్టింటి వద్ద ఉంటుంది. ఈనేపథ్యంలో శనివారం సాయంత్రం శివన్నారాయణ అత్త నాగలక్ష్మిపై రోకలిబండతో దాడి చేశాడు. తీవ్రగాయాలయిన నాగలక్ష్మిని 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

తాళంవేసి ఉన్న ఇంట్లో చోరీ

తిమిడితిపాడు(పర్చూరు), ఏప్రిల్ 6: తాళంవేసి ఉన్న ఇంట్లో చోరీకి పాల్పడిన సంఘటన కారంచేడు మండలం తిమిడితిపాడులో శనివారం చోటుచేసుకుంది. బాధితులు కంచర్ల రవీంద్ర దంపతులు ఇంటికి తాళంవేసి పొలానికి వెళ్లారు. మధ్యాహ్నం పాఠశాల నుంచి పిల్లలు భోజనానికి వస్తారని తాళాన్ని కిటికీలో ఉంచి వెళ్లారు. పొలం నుంచి తిరిగి ఇంటికి వచ్చేసరికి బీరువా తాళం తీసి ఉంది. బీరువాలో ఉన్న రూ.40వేల నగదు, అర సవరు ఉంగరం చోరీకి గురయిందని పోలీసులు సమాచారం అందించారు.

బాలికా విద్యకు ప్రోత్సాహం

బల్లికురవ, ఏప్రిల్ 6: ప్రభుత్వ పాఠశాలల్లో బాలికా విద్యకు అసిస్టు తమ వంతు ప్రోత్సహిస్తుందని ఆసంస్థ అసోసియేట్ డైరెక్టర్ జాష్టి విష్ణుప్రియ అన్నారు. శనివారం బల్లికురవ ఉన్నత పాఠశాలలో 8, 9 తరగతులు చదువుతున్న 16 మంది బాలికలకు సైకిళ్లను అందజేశారు. ఈసందర్భంగా విష్ణుప్రియ మాట్లాడుతూ బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాష్టి దుర్గారాణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

బల్లికురవ, ఏప్రిల్ 6: సార్వత్రి ఎన్నికలలో ఘర్షణలకు దిగితే కఠిన చర్యలు తప్పవని సీఐ నరసింహారావు హెచ్చరించారు. శనివారం మండలంలోని వేమవరం, వల్లాపల్లి, వైదన, గొర్రెపాడు, కూకట్లపల్లి, కొప్పెరపాడు గ్రామాలలో ప్రశాంతగా ఎన్నికలు జరిగేందుకు ప్రత్యేక పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోనేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బలరాంను కలిసిన మత్స్యకారులు



ఎమ్మెల్యే బలరాంను కలసి మద్దతు తెలుపుతున్న వాడరేవు మత్స్యకారులు

చీరాల, ఏప్రిల్ 6: మండలంలోని వాడరేవు మత్స్యకారులు శనివారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని కలిశారు. తమ మద్దతును తెలిపారు. ఈసందర్భంగా వారు తమ సమస్యలను పరిష్కరించి అండగా నిలవాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే బలరాం సానుకూలంగా స్పందించారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తాము అండగా నిలుస్తామని వారికి భరోసా కల్పించారు. మచ్చా సువార్త తదితరుల ఆధ్వర్యంలో మత్స్యకారులు కలిశారు.

నాగులపాడు ఉపసర్పంచ్ రాజీనామా

అద్దంకి, ఏప్రిల్ 6: మండలంలోని నాగులపాడు ఉపసర్పంచ్, 6వ వార్డు సభ్యురాలు మంగమూరి వెంకటవరలక్ష్మి శనివారం రాజీనామా చేశారు. వార్డు సభ్యురాలు, ఉపసర్పంచ్ పదవులకు కుటుంబ, ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ఎంపీడీవోకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. వెంకటవరలక్ష్మి రాజీనామాను ఆమోదించినట్లు ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. పంచాయతీ ఎన్నికల సమయంలో జరిగిన ఒప్పందాల అమలులో వచ్చిన తేడాల వల్ల రాజీనామా చేసి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఐదుగురు వలంటీర్లు రాజీనామా

వేటపాలెం(చీరాల), ఏప్రిల్ 6: వేటపాలెం మండలం కొత్తరెడ్డిపాలెంలో ఐదుగురు వలంటీర్లు శనివారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీవో మార్తమ్మకు అందజేశారు. దీంతో వారి వద్ద ఉన్న ప్రభుత్వ రికార్డులను, పరికరాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఎంపీడీవో గ్రామ కార్యదర్శిని ఆదేశించారు.

మార్టూరులో ఐదుగురు..

మార్టూరు, ఏప్రిల్ 6: మండలంలోని వలపర్ల గ్రామానికి చెందిన నలుగురు వలంటీర్లు, ఇసుకదర్శి గ్రామానికి చెందిన ఒకరు రాజీనామాలు చేసినట్లు ఎంపీడీవో నితిన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీనామా చేసిన వారిలో వలపర్ల గ్రామానికి చెందిన చేబ్రోలు శివ, కనమర్లపూడి శ్రీలత, తవ్వా లక్ష్మి, వాగిచర్ల వెంకట వసంత, ఇసుకదర్శికి చెందిన కోలా ఏసుబాబు ఉన్నారు.



రాత్రి 7 గంటల వరకు రాజుపాలెం రెస్ట్ ఏరియా వద్ద పోలీసులు ఆపిన వాహనాలు

భారీ వాహనాలు నిలిపివేత

» వేసవితాపానికి అల్లాడిన డ్రైవర్లు

మార్టూరు, ఏప్రిల్ 6: నెల్లూరు జిల్లా కావలిలో శనివారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభ జరగడంతో ఒంగోలు వైపు వెళ్లే భారీ వాహనాలను మండల పరిదిలో రాజుపాలెం రెస్ట్ ఏరియా వద్ద పోలీసులు నిలిపివేశారు. మార్టూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ఐ సైదా పర్యవేక్షణలో పోలీసులు వాహనాలను నిలిపివేశారు. ఉదయం నుంచి లారీలను, భారీ ట్రక్‌లను రెస్ట్ ఏరియాలో నిలిపివేశారు. దాంతో ఆ ప్రాంగణమంతా వాహనాలతో నిండి పోయింది. రాత్రి 7 గంటల వరకు పోలీసులు వాహనాలను వదలలేదు. విషయం తెలియని పలువురు వాహనదారులు, లారీల డ్రైవర్లు పోలీసులు ఒక్క సారిగా వాహనాలను నిలిపి వేయడంతో ఇబ్బందులకు గురయ్యారు. ఎండ విపరీతంగా ఉండటంతో వాహనాల డ్రైవర్లు మంచినీరు, మధ్యాహ్నం భోజనం కోసం ఇబ్బందులు పడ్డారు. ఎండ 40 డిగ్రీలు మించి ఉండటంతో వేసవి తాపానికి తట్టుకోలేక అల్లాడిపోయారు.

అరకొర బస్సులతో ప్రయాణికుల అవస్థలు



పర్చూరు బొమ్మల సెంటర్ కూడలిలో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

పర్చూరు, ఏప్రిల్ 6: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన మేమంతా సిద్ధం కావలి సభకు ఆర్టీసీ బస్సులను శనివారం తరలించటంతో ఉన్న అరకొర బస్సులతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ఒకపక్క మండుటెండలు, మరోపక్క ఉక్కపోతతో బస్సుల కోసం నిరీక్షిస్తూ ప్రయాణికులు అవస్థలు పడ్డారు. పర్చూరు కేంద్రంగా ప్రధాన పట్టణాలకు వెళ్ళాల్సిన ప్రయాణికులు స్థానిక బొమ్మల సెంటర్లో గంటల తరబడి వేచిఉన్నారు. గత్యంతరం లేక అధిక చార్జీలు చెల్లించి ఆటోలు, ప్రయివేట్ వాహనాల్లో తరలివెళ్ళారు. సీఎం సభతో మాకు ఈపరిస్థితి ఏమిటని ప్రయాణికులు వాపోయారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

చీరాల, ఏప్రిల్ 6: పురప్రజల సమస్యల పరిష్కారం, పట్టణాభివృద్ధి లక్ష్యంగా కౌన్సిల్ తీర్మానాలు ఉంటున్నాయని చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈసందర్భంగా అజెండాలో పొందు పరిచిన 13 అంశాలను కొద్దిపాటి చర్చతో ఆమోదించారు. ప్రాథమికంగా మున్సిపల్ దుకాణాల రెన్యూవల్స్, కూరగాయల మార్కెట్‌కు సంబంధించిన అంశాలు, బడ్జెట్‌కు సంబంధించిన పరిపాలన ఆమోదం తదితరాలను అజెండాలోని అంశాలుగా పొందుపరిచారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పురప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో కమిషనర్ చక్రవర్తి, డీఈ ఏసయ్య, తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో పోలీసుల కవాతు



పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న వన్‌టౌన్ పోలీసులు

చీరాలటౌన్, ఏప్రిల్ 6: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చీరాల పట్టణంలో శనివారం ప్రత్యేక పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్ నుంచి గడియార స్తంభం సెంటర్, కూరగాయల మార్కెట్, మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా వన్‌టౌన్ ఎస్సైలు వేమన, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పట్టణమంతా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచినట్లు చెప్పారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసరాల్లో అనుమానితుల గుర్తింపు, వాహనాల తనిఖీలు చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, ప్రత్యేక పోలీసు బలగాలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

చినగంజాం, ఏప్రిల్ 6: మండలంలోని పల్లెపాలెం సముద్రతీర ప్రాంతంలో ఉపాధిహామీ పథకం ద్వారా జరుగుతున్న కమ్యూనిటీ పాండ్స్, వరద కట్టల పనులను ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.రాజేష్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా ఉదయం 5.30గంటలకే పనికి వచ్చి 10గంటలకల్లా పని ముగించికుని వెళ్లాలని కూలీలకు సూచించారు.

పని ప్రదే శం వద్ద కూలీలకు వసతులను ఏర్పాటుచేయాలని మేట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో యూబీ వరప్రసాద్, ఏపీవో గోలి లక్ష్మీదేవి, ఈసీ సురేష్, గ్రామ కార్యదర్శి కె.నాగేంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి పూర్వవైభవం

» ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



కొణిదెన ఎస్సీ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ. ఏప్రిల్ 6: చంద్రబాబుతోనే రాష్ట్రానికి పూర్వవైభవం వస్తుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో నిరుపేదలు ఆర్థికంగా బలపడతారని చెప్పారు. శనివారం రాత్రి మండలంలోని కొణిదెన ఎస్సీ కాలనీ, ముస్లిం కాలనీ, గంగపాలెం గ్రామంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి వివరించారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనకబడిందన్నారు. పరిశ్రమలు లేవు, అభివృద్ధి పనుల లేవన్నారు. దీంతో యువత పనులు లేక వలస పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాలను కుదేలు చేసిందన్నారు.

ఎంతో అనుభవ శాలి, సంపద సృష్టించే సత్తా ఉన్న చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేస్తేనే ఈ రాష్టం మరలా పూర్వ వైభవం సాధిస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు. మాయమాటలు, అబద్ధాలతో, ఒక్క చాన్స్‌తో అధికారంలోకి వచ్చిన జగన్ మాట తప్పటం తప్ప ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఉద్యోగులకు వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి ఇప్పుడు మాట మార్చారని ధ్వజమెత్తారు. సామాన్యులు బతకటం చాలా కష్టంగా ఉందన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సర్వనాశనం అయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిగా ఏర్పాటు అయ్యాయని చెప్పారు. ప్రజలందరూ ఆదరించాలన్నారు. కార్యక్రమంలో మండల నేతలు కొండేటి ఇజ్రాయెల్, మలినేని గోవిందరావు, గొట్టిపాటి శంకర్, గుంజి సుబ్బారావు, చెరుకూరి అంజయ్య, తన్నీరు ఏడుకొండలు, ఇన్నమూరి ఉమమహేశ్వరరావు, కోసనం జగన్నాధం, తదితరులు పాల్గొన్నారు.

కాగా, మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బొజ్జా సామ్రాజ్యం ఇటీవల ప్రమాదంలో మృతి చెందింది. శనివారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నేతలు పాల్గొన్నారు.

కూటమి గెలుపే లక్ష్యంగా ముందుకుసాగాలి

» అభ్యర్థులు కొండయ్య, కృష్ణప్రసాద్ పిలుపు



కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎంఎం కొండయ్య, తెన్నేటి కృష్ణప్రసాద్‌ను సన్మానిస్తున్న మాజీమంత్రి పాలేటి రామారావు

చీరాల, ఏప్రిల్ 6: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మూడు పార్టీల శ్రేణులు ఉమ్మడి ప్రణాళికతో పనిచేయాలని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎంఎం కొండయ్య, తెన్నేటి కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయానికి బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ వచ్చారు. ఈసందర్భంగా కృష్ణప్రసాద్‌తో స్థానిక నాయకులు, కార్యకర్తల పరిచయ కార్యక్రమం ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను సత్కరించారు. శ్రేణులను కొండయ్య ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌కు పరిచయం చేశారు. భవిష్యత కార్యాచరణపై ఇరువురు శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో తటస్థులు, భావసారూప్యం కలిగిన ప్రతిఒక్కరిని కలుపునకుపోయే విధంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రచారం.. చీరాల, ఏప్రిల్ 6: కూటమి అభ్యర్థి కొండయ్య ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మండుటెండలో కూడా కొండయ్య కూటమి శ్రేణులతో కలసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణ పరిధిలోని ఆంధ్రరత్న రోడ్డు, కూరగాయల మార్కెట్ సెంటర్ తదితర ప్రాంతాల్లో ఓటర్లను కలిశారు. ఈసందర్భంగా కొండయ్య మాట్లాడుతూ చిరువ్యాపారులకు క్షేత్రస్థాయిలో తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, మామిడిపాక హరిప్రసాద్, గౌరీఅమర్నాథ్, బీజేపీ నేత మువ్వల వెంకటరమణారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, జనసేన వీరమహిళ పద్మిని, కొండ్రు రత్నబాబు, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడుతున్నకొండయ్య

రాష్ట్రానికి చంద్రబాబు అవసరం

చీరాల, ఏప్రిల్ 6: మనిషి ఆరోగ్యకరంగా ఉండాలంటే దేహానికి వ్యాయామం అవసరమని కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక ఎస్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో శనివారం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రం సంక్షేమంగా, అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు అవసరమని చెప్పారు. ఆయనను ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రతిఒక్కరూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

అగ్నిప్రమాదంలో జామాయిల్ తోటలు దగ్ధం



చక్రాయపాలెం వద్ద తగులబడుతున్న జామాయిల్ తోటలు

అద్దంకి, ఏప్రిల్ 6: అగ్నిప్రమాదం చోటుచేసుకొని సుమారు 15 ఎకరాల జామాయిల్ తోటలు దగ్ధమయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని చక్రాయపాలెంలో గుండ్లకమ్మ వైపు పొలాలలో శనివారం మధ్యాహ్నం జామాయిల్ తోటలకు నిప్పంటుకుంది. దీంతో అంజయ్య, శేషయ్య, సుబ్బారావు తదితరులకు చెందిన సుమారు 15 ఎకరాల జామాయిల్ తోటలు దగ్ధమయ్యాయి. సుమారు రూ.10 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్టు అంచనా. పక్కనే ఉన్న మొక్కజొన్న పొలంలోకి మంటలు వచ్చి కొద్దిమేర కాలేసరికి అద్దంకి నుంచి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలను అదుపుచేశారు. దీంతో భారీ ఆస్తి నష్టం తప్పింది.

శుక్రవారం ఉప్పలపాడులో సుమారు 25 ఎకరాలలో జామాయిల్ తోటలు దగ్ధం కావటం, మరుసటిరోజే చక్రాయపాలెంలో చోటు చేసుకోవటం చర్చనీయాంశంగా మారింది. ఆకతాయిలు పొలంలో సిగరెట్‌లు తాగి అగ్గి పుల్లలు పడవేసి ఉంటే ప్రమాదం జరిగి ఉంటుందా లేక వేరే కారణాల వల్ల అగ్ని ప్రమాదాలు జరిగాయా అన్న చర్చ సాగుతుంది.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కరణం వెంకటేష్

కొత్తపేట(చీరాల), ఏప్రిల్ 6 : రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష చేపట్టి, దీక్ష అనంతరం స్వీకరించే ఇఫ్తార్ విందులో తాను పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. స్థానిక ముస్లింలు శనివారం ఏర్పాటుచేసిన విందులో వెంకటేష్ పాల్గొన్నారు. వారికి అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో షేక్ హుమాయూన్ కబీర్, షేక్ సుభాని, షేక్ ఇలియాస్, వాహబ్, సలామ్, షేక్ మీరావలి, తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో వైసీపీ అభ్యర్థి వెంకటేష్



బల్లికురవ మండలం కొప్పెరపాడు వద్ద నామ్ రోడ్డు పై దట్టంగా ఉన్న మంచు

మండు వేసవిలో మంచు

అద్దంకి, ఏప్రిల్ 6: వేసవి ఎండలు ఒకవైపు మండుతుంటే.. మరోవైపు మంచు పడుతుంది. మండు వేసవిలో మంచు పట్టడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

శనివారం ఉదయం 8 గంటల వరకు మంచు పట్టింది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకే ఎండ తీవ్రత ఎక్కువైంది. దీంతో ప్రజలు రోడ్లపైకి రావాలంటే భయపడ్డారు.